

# చైతన్యరథం

తెలుగుదేశం



Voice of the leader

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# తెలుగుజాతి ఖ్యాతి


## చంద్రబాబు విజన్‌కు ప్రతిరూపంగా ఐఎస్‌బి

LISTEN WATCH

85% 6% 9%

చైతన్యరథం


LISTEN MORE




## జమిలి ఎన్నికల మేలు: కేంద్రం









ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ మీటర్ల ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం ఎందుకు అత్యుత్సాహం చూపుతోంది. దీని వెనుక పెద్ద స్కాం ఉందని అనుమానించాల్సి వస్తోంది.

- పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే



## తెలుసుకోండి

ఇదేం పాలన

### రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేశారు

వచ్చే ఎన్నికలలో వైసిపిని ఇంటికి సాగనంపాలని నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేశారని చెప్పారు. సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారని అన్నారు. జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

పిలుపు

### టిడిపిని గెలిపిద్దాం రాష్ట్రాన్ని బాగు చేసుకుందాం

తెలుగుదేశం పార్టీ గిరిజనుల అభివృద్ధికి ఎంతో చేసిందని, చంద్రబాబు గిరిజన సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, నేడు అవి ఏవి కనిపించడం లేదని సాలూరు టిడిపి ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మావుడి, కొత్తవలస, పులిగాని వలస, గాది పిల్లి వలస, సోమడవలస తదితర గిరిజన గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపిని గెలిపించాలని కోరారు.

సూచన

### వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలి

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు కోరారు. బొండపల్లి మండలంలోని ముద్దూరులో ఇదే కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. జగన్ పాలన కక్ష సాధింపు చర్యగా ఉందన్నారు.



## జీతాలివ్వని ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందా?

- ఇప్పటికీ చెల్లించకపోవడం దారుణం
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

ఒకటవ తారీఖు వచ్చిందంటే చాలు ఠంచనుగా ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాలో జీతాలు పడేవని, కానీ నేడు జగన్ పుణ్యమా అని ఎప్పుడు జీతాలు పడతాయో తెలియని అయోమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు విమర్శించారు. రెండు వారాలు దాటినా ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా జీతాలు చెల్లించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసిపియేనని ఆయన పేర్కొన్నారు. ఇదేమి కర్మ ఈ ప్రభుత్వ ఉద్యోగులకు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటికీ ఇంకా 45 శాతం మంది ఉద్యోగులకు జీతాలు అందలేదంటే ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో అర్థమవుతుందన్నారు. జీతమో మహాప్రభో అని ఉద్యోగస్తులు రోడ్డెక్కాల్సిన ఖర్మ ఎందుకొచ్చిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికీ ఇలాంటి పరిస్థితి అయితే ఇక ముందు ముందు ఎలాంటి సమస్యలు వస్తాయోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగులు కలిపి 13 లక్షల మంది ఉన్నారని, వీరికి ప్రతీనెలా రూ.5.5 కోట్లు జీతాలు చెల్లించాలని తెలిపారు.

## పెద్దపొల్లపై వైసిపి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తోంది: భూదేవి

సీతంపేట, మండలంలో పెద్ద పొల్ల, గడిగుజ్జి, మర్రిమానుగూడ లలో టిడిపి నాయకురాలు పడాల భూదేవి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విశేష స్పందన లభించింది. సమస్యలను గిరిజనులు భూదేవి దృష్టికితీసుకువచ్చారు. పెద్దపొల్లపై వైసిపి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ఏటా వేసవి నీటి కొరత తప్పడం లేదని తెలిపారు. అర్థాంతరంగా ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయని పేర్కొన్నారు. వైసిపి మూడున్నర ఏళ్ల పాలనలో గిరిజనులకు ఒరిగేదేమీ లేదని భూదేవి అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చేలా కృషి చేద్దామన్నారు.

దారుణం

### గిరిజన బతుకుల్లో నీళ్లు పోశారు

టిడిపి పాలనలో ఉన్న సంక్షేమ పథకాలకు కోతకోసి గిరిజన బతుకుల్లో వైసిపి ప్రభుత్వం నీళు పోసిందన్నారు. యువతకు ఉపాధి లేక వలస బాట పడుతున్న దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇవేమీ సీఎం జగన్‌కు పట్టడం లేదని భూదేవి అన్నారు.



LISTEN

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు, నియోజకవర్గ నాయకులు నివాళులర్పించారు.




## ముఖ్యమంత్రి జగన్‌కు రైతుల ఉసురు తగులుతుంది

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు రైతుల ఉసురు కచ్చితంగా తగులుతుందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ, నర్సీపట్నం మండల, కొత్త లక్ష్మీపురం గ్రామం లో ఇదేమికర్మ మన రాష్ట్రానికిలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో రైతులు మూడు ఏళ్లలో దివాలా తీశారన్నారు. ఏటా వరుస తుపానులతో వ్యవసాయం అతలాకుతలం అయ్యిందన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక కూలీలుగా మారుతున్నారని, పొరుగు రాష్ట్రాలకు వలస పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు అన్నారు. పండిన పంటను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా కొనుగోలు చేయడం లేదని, బస్తాలు చిరిగాయని, ధాన్యం రంగు మారిందన్న కుంటి సాకులు చెప్పి, రైతు బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో అసమర్ధ పాలన సాగుతోంది. రైతుల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తానని రైతులను జగన్ నట్టేట ముంచాడు.
-ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

సంక్షిప్తం

ఆవేదన

## మరమ్మతులు లేక రహదారులకు ఇదేం ఖర్మ

భీమవరంలోని 29 వార్డ్ ప్రకాష్ నగర్ క్లస్టర్ ఇంచార్జ్ పొమర్తి వెంకటరామయ్య, యూనిట్ ఇంచార్జ్ కటికల పల్లారావుల అధ్వర్యంలో ఇదేంకర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ జగన్ పాలనలో రహదారులు మరమ్మతులకు నోచుకోక రోడ్లకు ఇదేంకర్మ అని వ్యాఖ్యానిస్తు న్నారని తెలిపారు. మెట్టే పార్ధ సారథి మాట్లాడుతూ నిత్యావసర ధరలను వైసీపీ సర్కార్ అదుపు చేయలేక పోయిందన్నారు.

నిస్సహాయత

## అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం విఫలం

వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో తీవ్రవైఫల్యం చెందిందని టీడిపి నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. యనమదలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. కార్య క్రమంలో చింతపల్లి వీరభద్ర రావు, కొమరిన వీర్రాజు, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విసుగుచెంది

## ఈ పాలన ఎప్పుడు పోతుందా అని ఎదురు చూపులు

రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనతో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, రాష్ట్రానికి ఇదేం ఖర్మ అని వాపోతున్నారని నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు విమర్శించారు.
నడిపల్లిలో ఇదేం కర్మ కార్యకక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పరిపాలన ఎప్పుడు పోతుందో అని ఎదురు చూస్తున్నారన్నారు.

# ఎవరిని కదిపినా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ఆవేదన

- అందనంత ఎత్తులో ధరలు
- ఇదేం ఖర్మ అంటున్న మహిళలు

జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ 27, 28, 29 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా చింతలపూడి పరిశీలకుడు కోళ్ళ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, రామకృష్ణ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో సమస్యలను తెలుసుకున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవడంతో మహిళలు, ఇసుక ధరలు పెరిగిపోవడంతో భవన నిర్మాణ కార్మికులు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయటం వలన మాకు ఇదేం ఖర్మ అనే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.



LISTEN

జంగారెడ్డిగూడెంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో తూటికుంట రాము, పెనుమర్తి రాంకుమార్, బొబ్బర్ రాజు పాల్ కుమార్, నంబూరి రామచంద్ర రాజు, కరుటూరి రమాదేవి, తెల్లగారుపు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం నిరుపమానం: టిడిపి నేతల నివాళి

రాష్ట్ర ప్రజల కోసం అసువులు బాసిన అమరుడు పొట్టి శ్రీరాములు అని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ నివాళులు అర్పించారు. జంగారెడ్డిగూడెంలో గురువారం కృష్ణ అధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణ టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆర్య వైశ్య నేత కంచర్ల రమేష్, నంగులూరి జగత్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, పెనుమర్తి రామ్‌కుమార్, బొబ్బర రాజ్‌పాల్, నంబూరి రామచంద్ర రాజు, ఆకుమర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మంచి చెడు

## సర్పంచ్ భర్తకు పరామర్శ

ఇటీవల అనారోగ్యానికి గురైన ముసునూరు సర్పంచ్ భర్త కొండేటి ఇర్మియాను, నూజివీడు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, ముద్రబోయిన వెంకటేశ్వరరావు పరామర్శించారు. సర్పంచ్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

పాలన వైఫల్యం

## జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ముద్దరబోయిన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి ఖర్మ మరెన్నడు లేదని, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన అన్నారు. చెక్కపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా సమస్యలను వివరిస్తూ, ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ముందుకు సాగారు. చెక్కపల్లి సర్పంచ్ రాధిక, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

పాలకొల్లు పట్టణంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నిమ్మలతో పార్టీ శ్రేణులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో పరిస్థితులు తలకిందులయ్యాయి. సామాన్యులపై భారాలు మోపుతూ వైసిపి దుర్మార్గ పాలన సాగిస్తోంది.

– బోండా ఉమా, విజయవాడ సెంట్రల్ ఇన్‌చార్జి



సంక్షిప్తం

నివాళి

## జగ్గయ్యపేటలో ఘనంగా అమరజీవి వర్ధంతి

జగ్గయ్యపేట పట్టణం బస్టాండ్ సెంటర్‌లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. పొట్టి శ్రీరాములు విగ్రహానికి టిడిపి నేతలు పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలేశార న్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, టిడిపి పట్టణ అధ్యక్షుడు మెకా వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంజలి

## మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

తెలుగువారి న్యాయమైన హక్కు కోసం ఆత్మబలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని టిడిపి మంగళగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి అన్నారు. మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా శ్రేష్టి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం టిడిపి పనిచేస్తోందని, ఆయన బాటలోనే సాగుతోందన్నారు.

పర్యటన

## తిరువూరు ఒకటో వార్డులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ స్థానిక ఒకటో వార్డులో గురువారం పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. తాగునీరు రోజు రాకపో వడంతో ఇబ్బందులు పడు తున్నామని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా దేవదత్ మాట్లాడుతూ జగన్ పాలన పోయి, అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో సాగాలంటే చంద్రబాబు రావాలన్నారు.

# చట్టం కొందరికి మాత్రమే చుట్టమా?: బాలకోటయ్య

డీజీపీకి లేఖ

చట్టం అందరికీ చుట్టమా? లేక కొందరికేనా? డిజిపి సమాధానం చెప్పాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రశ్నించారు. గురువారం ఈ మేరకు బహిరంగ లేఖను ఆయన విడుదల చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత పాశవికంగా హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్‌పై విడుదలైతే, భారీ స్వాగత, సత్కారాలకు అనుమతి ఎలా ఇస్తారని అన్నారు. ఒకపక్క అనంతబాబు బెయిల్ పై విడుదలయితే, మాకు ప్రాణాపాయం ఉందని తల్లి, తండ్రి, భార్య మీడియా ముందుకు వచ్చి కన్నీళ్లు పెడుతున్నా, అభయం ఇవ్వడానికి చేతులు ఎందుకు రావడం లేదో చెప్పాలని పేర్కొన్నారు. అనంతబాబు స్వాగత సత్కారాలకు అనుమతి ఇచ్చిన ఎస్పీని, సంబంధిత పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ అనంత బాబు కారణంగా సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఎలాంటి ప్రాణహాని జరిగినా, అందుకు డీజీపీనే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పోలీసు శాఖకు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగులుతాయని విమర్శించారు.

కమిటీ ఊసేది

### విచారణ కమిటీ ఏది డీజీపీ?

రాష్ట్రంలో జరిగిన దళితుల హత్యలు, అత్యాచారాలపై విచారణ కమిటీని ఎందుకు వేయలేదని పోతుల బాలకోటయ్య ప్రశ్నించారు. రాజకీయ నేతలకు తలలు ఊపే సంస్కృతి సరైంది కాదని సూచించారు.



LISTEN

మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కొమ్మారెడ్డి పట్టాభి తదితరులు



LISTEN

చిలకలూరిపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన టిడిపి ఇన్‌ఛార్జ్ పత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు

పిలుపు

## ప్రజల్లో చైతన్యం తేవాలి: పుల్లారావు

ప్రజలలో చైతన్యం తీసుకురావాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. చిలకలూరిపేట టిడిపి కార్యాలయంలో 20 నుండి 38 వార్డుల వరకు, ఈ రోజు జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" రియల్ టైం స్ట్రాటజీపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసం, అక్రమాలు, అరాచకాలను ప్రతిఒక్క కార్యకర్త, నాయకుడు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పేరుతో జరుగుతున్న కార్యక్రమంలో శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమానికి ముందుగా అమర జీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతుల సందర్భంగా, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రియల్ టైం స్ట్రాటజీ పైన, సూపర్ 30పైన ఐటీడీపీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మారెళ్ళ అప్పారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పరీక్షలు దగ్గరపడుతుంటే ఉపాధ్యాయుల బదిలీలు ఎలా చేస్తారు?. ఈ పని ఎప్పుడో చేసి ఉండాలి. ఇప్పుడు చేస్తే విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుంది కదా.

– కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే



స్పందించండి

విజ్ఞప్తి

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అర్ధవీడు మండలం మాగుటూరులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాండూస్ తుపాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారందరికీ తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు.

తెలుసుకోండి

## ఏపీని క్రైమ్‌కు అడ్డాగా మార్చిన ఘనత జగన్‌దే

వెంకటగిరి నియోజకవర్గం వెంకటగిరి టౌన్, 17వ వార్డులో టౌన్ టిడిపి అధ్యక్షుడు శ్రీరామ దాసు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. జగన్ మూడున్నరేళ్ల కాలంలో ఏపీని క్రైమ్‌కు అడ్డాగా మార్చారని ఆరోపించారు. రాష్ట్రంలో విచ్చల విడిగా గంజాయి, డ్రగ్స్ సరఫరా జరుగుతోందని, ఈ కారణంగా యువత పెడదారి పడుతున్నారని శ్రీరామదాసు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

నిలదీత

## ఈ ప్రభుత్వంలో పేదలకు న్యాయమెక్కడ?

వెంకటగిరి నియోజకవర్గం, రాపూర్ మండలంలోని పాత హరిజనవాడలో మహిళా మండలి అధ్యక్షురాలు రవణమ్మ ఆధ్వర్యంలో మండల టిడిపి నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అరాచకాలు, టిడిపి ప్రభుత్వ పాలనలో పథకాల గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన ముడున్నరేళ్లల్లో అభివృద్ధి జరగలేదని రవణమ్మ మండిపడ్డారు. పేదవారికి న్యాయం జరగడం లేదన్నారు.



LISTEN

పొగాకు బోర్డు ఈడీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటిలతో పాటు దామచర్ల, నూకసాని తదితరులు.

# పంటల నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం: పాశం

ఇలాగైతే ఎలా?

మాండూస్ తీవ్ర తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను, ప్రజలను పరామర్శించి, భరోసా కల్పించే కార్యక్రమంలో భాగంగా, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చిల్లకూరు, వాకాడు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ మాండూస్ తుపాను కారణంగా రాష్ట్రంలో రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. దెబ్బతిన్న పంటలను అంచనా వేయడంలోను, నష్ట పరిహారం అందించటంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. పేరుకే జీవోలను సృష్టించి, తడిసిన పంటలను మేమే కొంటున్నాం అంటూ పత్రిక ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో రైతులు తుపాను కారణంగా పూర్తిగా మునిగిపోయారన్నారు. మూడు వారాల క్రితం నియోజకవర్గంలో రైతులు వరి నాట్లు వేశారని, ఈ వర్షం వలన అంత మునిగి పోయి పనికి రాకుండా పోయిందన్నారు. కురిసిన వర్షాలకు తిప్పగుంటపాలెం గ్రామంలో ప్రజలు బయటకు రాలేని పరిస్థితుల్లో ఉండగా, తాము పలకరించి, కూరగాయలు అందిద్దాం అని వెళుతుంటే, బోట్‌లను వెళ్లనీయకుండా అధికారులు అడ్డుపడటం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, అప్పుడు వంతెన నిర్మించుకుంటామని సునీల్‌కుమార్ స్పష్టం చేశారు.

సూచన

### అడ్డుకోవడం పద్ధతి కాదు

ప్రతి పక్షంగా మేము ప్రజలను కలవడానికి వెళు తుంటే ఇలా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని సునీల్ కుమార్ అధికారులకు హితవు పలికారు. మీరు ఇలానే చేస్తుంటే మీ కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.



LISTEN

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కదిరి నియోజకవర్గంలో, ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

## బంగారు వర్తకులకు టిడిపి సంఘీభావం

నెల్లూరు నగరంలో రెండ్రోజులుగా బంగారం దుకాణాలపై దాడులు జరుగుతున్నాయి. ఈక్రమంలో వ్యాపారులంతా నగరంలో దుకాణాలు మూసివేశారు. వారంతా టిడిపి నగర అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావును కలిశారు. ఈ దాడుల వెనుక ప్రభుత్వం ఉందని, రాష్ట్ర పరిస్థితి అధ్వాన్నంగా ఉండటం వల్లే జగన్ పరోక్షంగా డబ్బు కోసం ఈ దాడులు చేయిస్తున్నారని ధర్మవరపు ఆరోపించారు. ఏదో రకంగా ఖజానాను నింపుకోవాలని జగన్ చూస్తున్నారని, తుపానుకంటే సీఎం ప్రమాదకరమైన మనిషని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



కడపలో స్టీల్ ప్లాంట్ పేరుతో జగన్ సరికొత్త నాటకానికి తెరతీశారు. నిరుద్యోగులను హోల్‌సేల్‌గా మోసం చేస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

– లింగారెడ్డి, టీడీపీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు

సంక్షిప్తంగా..

అంజలి

## అమరజీవి, ఉక్కుమనిషికి ఘన నివాళి

అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాలు గురువారం పెనుగొండ టీడీపీ కార్యాలయంలో జరిగాయి. టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి ఆత్మ బలిదానంతో ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. ప్రస్తుతం మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని నాశనం చేస్తోందన్నారు.

ఆగ్రహం

## మౌలిక సదుపాయాలు కల్పించండి

అనంతపురం నియోజకవర్గం గండికోట జలాశయం కింద కొండాపురం మండలంలో ముంపునకు గురైన 22 గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని టీడీపీ మండలాధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వచ్చి 40 నెలలు గడుస్తున్నా సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆవేదనతో..

## 23న సీఎంకు వినతిపత్రం ఇస్తాం: టీడీపీ

కమలాపురం నియోజకవర్గ సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తామని టీడీపీ నియోజకవర్గ నేత ఖాదర్ భాషా అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 23న సీఎం జగన్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆయన్ను కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. సీఎం మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గ సమస్యలు తెలియజేస్తామన్నారు.



LISTEN

టీడీపీ పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరిగింది. పలువురు టీడీపీ నాయకులు పాల్గొని అమరజీవికి నివాళులర్పించారు.

పిలుపు

## అమరజీవి స్ఫూర్తితో జగన్ పాలనను ఎండగట్టాలి..

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం లోని ఎన్టీఆర్ భవనంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నేటి యువత జగన్ పరిపాలనను ఎండగట్టాలన్నారు. అవినీతిపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జులు డిష్ మురళి, తలారి సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెన్నానదిలో ఆగని వైసిపి దందా : ఎర్రమట్టి, ఇసుక భారీగా తరలింపు

**అక్రమ అనుమతి పత్రాలు సృష్టించి తవ్వకాలు.. వైసిపి నేతల ఆగడాలు**

ప్రతిపక్షాలు ఎన్ని ఆందోళనలు చేస్తున్నా.. హైకోర్టు ఎన్ని మొట్టికాయలు వేస్తున్నా పెన్నానది ఇసుక అక్రమ తవ్వకాలు ఆగట్లేదు. అధికారం ఉంది కదా.. అని అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారం ఎర్రమట్టి, ఇసుకను కొల్లగొడుతున్నారు. అనంతపురం జిల్లాలోని పామిడిలో పట్టపగలే ట్రాక్టర్లు, టిప్పర్లు దర్జాగా తిరుగుతున్నా అధికారుల్లో స్పందన లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికార పార్టీ ప్రజాప్రతినిధుల పేరు చెప్పి, అనుమతి ఉందని బుకాయిస్తున్నారు. సంబంధంలేని పత్రాలు చూపెడుతున్నారు.

నెల రోజులకుపైగా ఈ దందా సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు అటువైపు తొంగి చూడడం లేదు. గతంలో ట్రాక్టర్ మట్టి రూ.500 - రూ.700 మధ్య లభించేది. ఇప్పుడు రూ.1,100 నుంచి రూ.1,300 ధర నిర్ణయించి అమ్ముతున్నారు. పెన్నానది నుంచి ఇసుకను తోడేస్తున్నారు. గతంలో రూ.1,000 ధర పలికిన ట్రాక్టర్ ఇసుకను నేడు రూ.1,500 నుంచి రూ.2వేలకు అమ్ముతున్నారు. ఇసుక, ఎర్రమట్టిని అక్రమంగా తరలించేందుకు అధికారులను బురిడీ కొట్టించారు. పత్రాలు సృష్టించి అక్రమంగా తరలిస్తున్నారు.

ఖండన

## నవరత్నాల్లో ఓ భాగమా : టీడీపీ

ఇసుక దోపిడీ నవరత్నాల్లో భాగమైపోయిందని టీడీపీ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి విమర్శించారు. పెన్నానది నుంచి వేల టన్నుల ఇసుకను తరలిస్తున్నారని, వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.




LISTEN

పొట్టి శ్రీరాములు విగ్రహానికి గురువారం నివాళులర్పిస్తున్న డోన్ నియోజకవర్గ టీడీపీ నేతలు ధర్మవరం సుబ్బారెడ్డి, ఇతర నాయకులు

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

సంకల్ప సిద్ధి వ్యవహారంలో వైసీపీ కీలక నేతల హస్తం ఉంది. పేదల డబ్బులు తిరిగి ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపించాలి.

– కనకమేడల రవీంద్ర కుమార్, ఎంపి





LISTEN

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురువారం హైదరాబాద్‌లో కలిసిన కేజీఎఫ్ సినిమా హీరో యష్. ఇరువురు అరగంటసేపు ముచ్చటించుకున్నారు.

నివాళి

## పొట్టి శ్రీరాములుకు నివాళి

ఎర్రగొండపాలెం టీడీపీ నియోజకవర్గ ఇందార్జ్ గూడూరి ఏరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలమే మనం అనుభవిస్తున్నామని, అలాంటి మహోన్నత వ్యక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మన్నే రవీంద్ర, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



డిమాండ్

## ఏ ప్రాతిపదికన అమూల్‌కు డెయిరీలు అప్పగించారు: పట్టాభి

ఆంధ్రరాష్ట్రంలోని డెయిరీలను ఏ ప్రాతిపదికన అమూల్‌కు అప్పగించారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. బోనస్‌లే కాకుండా రాష్ట్రంలోని సహకార డెయిరీలు కళ్యాణమస్తు, క్షీరబంధు వంటి పథకాలు పాడి రైతులకు అమలు చేస్తున్నాయి. సబ్సిడీపై పశు గ్రాసం, దాణా అందిస్తున్నాయి. అమూల్ సంస్థ ఎంతమంది రైతులకు, ఎన్నిలీటర్లకు రూ.4 బోనస్ ఇచ్చిందో, పాడి రైతులకు ఎలాంటి పథకాలు అమలు చేస్తుందో సరైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమూల్ సంస్థకు ఉపయోగపడే జీఎంసీయూల ఏర్పాటుకు రూ.979కోట్లు, ఏఎంసీయూలు ఏర్పాటుకు రూ.1700 కోట్ల ప్రభుత్వ నిధులు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం

# మాండూస్ తుఫాను బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి

ధాన్యం రైతుల సమస్యలు పరిష్కరించాలి

సీఎస్‌కు నారా చంద్రబాబు నాయుడు లేఖ

మండూస్ తుపాను బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎస్‌కు లేఖ రాశారు. 'పంట చేతికందే సమయంలో మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి అన్నదాతల కంట కన్నీరు మిగిలింది. తుఫాను కారణంగా 8 జిల్లాల్లో పంట నష్టం జరిగింది. అనంతపురం, కడప, అన్నమయ్య, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనంతపురం జిల్లాలో వరి పంట, అపరాలు, కడప, అన్నమయ్య జిల్లాలలో అరటి, బొప్పాయి, అపరాలు, నెల్లూరులో వరి నార్లు, ప్రకాశంలో పొగాకు, పప్పు శనగ, మిరప, ధాన్యం, ప్రత్తి, మినుము, గుంటూరులో వరి, మిరప, కృష్ణాలో వరి, అపరాల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. పత్తి, మిరప, సెనగ, పొగాకు, మినుముతో పాటు ఉద్యాన పంటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. వేసిన విత్తనాలు కుళ్లిపోవడం, మొలకెత్తినచోట మొక్కలు కొట్టుకుపోవడం, దెబ్బతినడం జరిగింది. కోతకొచ్చిన వరి పంట నీటమునగడంతో పాటు ఆరబెట్టిన ధాన్యం తడిసింది. ఈ తుఫానుతో రైతులకు వేల కోట్ల నష్టం జరిగింది. ఇటువంటి తీవ్ర పరిస్థితిలో కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధాన్యంలో తేమ 17 శాతం కంటే అధికంగా ఉంటే మద్దతు ధరలో కోత కోస్తున్నారు. తేమ శాతం తగ్గించుకునేందుకు రైతులు వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. 20 రోజులు పైగా ధాన్యాన్ని రోడ్లపై, కళ్లాల్లో ఉంచాల్సి వస్తోంది. ధాన్యం ఆరబెట్టడానికి బరకాలు, టార్పాలిన్లు, కూలీల ఖర్చు రైతుకు అదనపు భారంగా మారుతుంది. నాలుగు ఎకరాలు సాగుచేసే రైతు ఈ కారణంగా రూ.20 నుంచి 30 వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుంది. వర్షాలకు తోడు వరి రైతులను గోనె సంచుల కొరత వేధిస్తోంది. ఆర్బీకేల చుట్టూ రైతులు కాళ్లరిగేలా తిరుగుతున్నా దొరకని పరిస్థితి. ప్రభుత్వానికి గత ఏడాది ధాన్యం అమ్మిన రైతులకు నేటికీ చెల్లింపులు జరగలేదు.' అంటూ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాజీ సీఎం చంద్రబాబునాయుడు సీఎస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఆగ్రహం

## వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు కోరారు. బొండపల్లి మండలంలోని ముద్దూరులో 'ఇదే కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం టీడీపి మండల అధ్యక్షుడు కోరాడ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ జగన్ పాలన కక్షసాధింపు చర్యగా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు రావాలన్నారు. మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, పలువురు టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు: చంద్రబాబు

ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా చెల్లించడం లేదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ ఆంక్షలు, నిబంధనల కారణంగా పంటను సరైన ధరకు అమ్ముకునే పరిస్థితి లేక రైతులు నానాయాతన పడుతున్నారన్నారు. ఆర్‌బీకేలకు ధాన్యాన్ని తీసుకెళ్తే తేమశాతం ఎక్కువ ఉందని, రంగు మారిందని మద్దతు ధరల్లో కోత పెడుతున్నారు. మరోవైపు గతేడాది జరిగిన ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు రైతులకు పూర్తిగా చెల్లింపులు జరగలేదన్నారు. టీడీపీ హయాంలో ధాన్యాన్ని కల్లాల్లోనే కొనుగోలు చేసి రోజుల వ్యవధిలో చెల్లింపులు చేశామన్నారు.



LISTEN

అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1912



తెలుగు సినిమా దర్శకుడు, రచయిత, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు జయంతి. పలు హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించారు.

వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

శుక్రవారం, 16 డిసెంబర్ 2022

1923 100 2023

షష్టిపూర్తి

ఎన్.టి రామారావు



1985లో చైతన్యరథంతో ఎన్నికల ప్రచార పాల్గొన్న తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్ టీ రామారావు

## రైతుల ఆత్మహత్యలపై సర్కారు వక్ర భాష్యం

అన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టించి, రాష్ట్రాన్ని అధోగతికి పాలుజేసిన జగన్ సర్కార్ చేసిన తప్పులను వేటిని ఒప్పుకోకపోవడం విచారకరం. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి పార్లమెంట్ సాక్షిగా కేంద్రం చేసిన ప్రకటనలకు సైతం వక్ర భాష్యం చెబుతున్నది. అవి రైతు కూలీల ఆత్మహత్యలని, పైగా ఇవి వ్యవసాయానికి సంబంధించినవి కావని చెప్పడం పాలకుల బుకాయింపులకు పరాకాష్టగా భావించాలి. సాగు భారమై, అప్పుల బాధలతో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిన మాట నూటికి నూరుశాతం నిజం. ఆత్మహత్య చేసుకున్నది రైతులు కాదని, రైతు కూలీలని చెప్పడం మరి విడ్డూరంగా ఉంది. అంతేకాదు రైతు కూలీలే అనుకున్నా అవి కూడా వ్యవసాయానికి సంబంధించినవేనన్న విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసికూడా ఇంత తేలిగ్గా వైసిపి అబద్ధాలు ఆడుతోంది. అంటే మనుషులంటే ఆ పార్టీకి, ప్రభుత్వానికి ఎంత చులకనో అర్థం చేసుకోవచ్చు. అసలు సమస్యను పక్కదారి పట్టించడానికి అవి రైతు కూలీల ఆత్మహత్యలని, వ్యవసాయంతో సంబంధం లేదంటూ కొత్త వాదనను తెరపైకి తీసుకొని రావడం వింతగా అనిపిస్తుంది. రాష్ట్రంలో 2019, 2020, 2021లో 1,673 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్టు కేంద్ర మంత్రి ప్రకటించారు. అదంతా అబద్ధమని, జగన్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఆత్మహత్యలు చేసుకున్నది 1,001 మాత్రమేనంటూ చెప్పడం అబద్ధాన్ని కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తోంది.

## బొత్స నోటి దురద తగ్గించుకోరా ?

ఆంధ్రప్రదేశ్‌కు ఒక్కటే రాజధాని అని, అందుకు మాత్రమే నిధులు ఇచ్చామంటూ ఒక పక్కన కేంద్రం పదేపదే స్పష్టమైన ప్రకటనలు చేస్తుంటే రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం పాలనా రాజధాని రూట్ మ్యాప్ సిద్ధమంటూ చెబుతున్న మాటలు వెగటుగా అనిపిస్తున్నాయి. వాగుడుకాయగా ముద్ర వేయించుకున్న బొత్సకు కేంద్రం మాటలు వినిపించడం లేదేమో. అమరావతి పాదయాత్ర సమయంలోనూ ఇలానే నోరుపారేసుకున్నారు. అధినేత మెప్పుకోసం వైసీపీ మంత్రులు, నేతలు ఇష్టం వచ్చినట్టు నోరుపారేసుకోవడం మానుకోవాలి. విమర్శ లేదా ప్రతివిమర్శ హుందాగా ఉండాలి కాని, జనం చీదరించుకునేలా ఉండకూడదు. ఈ విషయాన్ని వైసీపీ నేతలు తెలుసుకోవాలి.

## టిడిపి హయాంలో బిసిలకు సంక్షేమం, సాధికారిత




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం బిసిల జీవన ప్రమాణాలు పెంపొందించింది. ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెడుతూ, అదే సామాజిక న్యాయమంటూ వైసీపీ బుకాయిస్తోంది. బిసిలను ఎవరు ఉద్ధరిస్తున్నారు? వారితో ఎవరు పబ్బం గడుపుకుంటున్నారు? అనేది తేటతెల్లమైంది. తెలుగుదేశం హయాంలో బిసిలకు నిజమైన సాధికారిత చేకూరింది. పార్టీ మూల సిద్ధాంతంలోనే బిసి సంక్షేమం ఇమిడి ఉంది. సంక్షేమంతోనే సరిపెట్టకుండా అధికారంలోనూ బిసిలను భాగస్వామ్యం చేసేందుకు తొలుత ఎన్టీఆర్, ఆ తర్వాత



చంద్రబాబునాయుడు ఎంతో కృషిచేశారు. వైసీపీ ప్రభుత్వం బిసి వర్గాలను ఓట్లురాల్చే యంత్రాలుగానే పరిగణిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించారు. వైసీపీ ప్రభుత్వం దాన్ని 24 శాతానికి కుదించింది. ఫలితంగా 16,800 మంది అర్హులైన బిసిలు పదవులకు దూరమయ్యారు. దీన్ని సామాజిక న్యాయంగా ఎలా పరిగణించాలి? చట్టసభల్లో, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్ కల్పనకు టిడిపి కృషి చేసింది. వైసీపీ ఆ దిశగా ప్రయత్నం చేసిన దాఖలాలు ఎక్కడా లేవు. చంద్రబాబు హయాంలో బిసి కార్పొరేషన్ల ద్వారా 3,74,852 మందికి రెండు లక్షల వంతున రుణపంపిణీ జరిగింది. వైసీపీ హయాంలో ఆ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి, కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు ఘనంగా ప్రకటించుకున్నది. నిధులు, విధులు, కనీసం కార్యాలయం సైతం లేకుండానే వాటి పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆయా కార్పొరేషన్ల ద్వారా ఎంతమందికి, ఎంతమేర లబ్ధి చేకూరిందనేది ఆలోచించాలి. టిడిపి హయాంలో చేతివృత్తులు వారికోసం రూ.964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లు సరఫరా చేసింది. వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా ఆ పనిముట్లు గోదాముల్లోనే తుప్పుపట్టి ఎందుకూ కొరగాకుండా పోయాయి.

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పశువులకంటే హీనంగా సిదిరి అప్పలరాజు పరిస్థితి ఉంది. రాష్ట్ర పరువును 'అమూల్' కోసం తాకట్టు పెడుతున్నారు. కోట్ల విలువ చేసే భూములను ధారాదత్తం చేస్తున్నారు.

- ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్యే



## ఏమన్నారంటే



### డెయిరీ ఆస్తుల కబ్జాకి జగన్ మరో కొత్త అవతారం: పట్టాభి

జగన్ రాష్ట్రంలో సహకార డెయిరీల ఆస్తులు కబ్జా చేయడానికి సరికొత్తగా 'అమూల్ బేబీ' అవతారం ఎత్తారని టీడీపీ జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. పాడి పరిశ్రమను తన గుప్పెట్లో పెట్టుకోవాలన్న కుతంత్రంతోనే జగన్ అమూల్ జపం చేస్తున్నారన్నారు. అడ్డగోలుగా చిత్తూరు డెయిరీ ఆస్తుల్ని నామమాత్రంగా ఏడాదికి రూ.కోటి చొప్పున 99 ఏళ్లకు అమూల్‌కు లీజుకిచ్చారు. ఏడాదిలో అధికారం కోల్పోయి చంచల్‌గూడ జైల్లోఉండే జగన్‌కు రూ.650 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని 99 ఏళ్ల పాటు లీజుకిచ్చే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు.



### ఉపాధ్యాయులపై జగన్ కక్ష సాధింపు: రామకృష్ణ

విద్యావ్యవస్థను సర్వనాశనం చేసింది చాలక ఉపాధ్యాయులపై కక్ష కడతారా? అని మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ ప్రశ్నించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతుంటే బదిలీలు ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. జీవో నెం.180 ద్వారా ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు రంగం సిద్ధం చేసింది. ఉపాధ్యాయుల్ని ఇబ్బంది పెట్టడానికి, పని భారం పెంచడానికే ప్రభుత్వం బదిలీల పేరుతో వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం బదిలీలపై సరైన, హేతుబద్ధమైన నిర్ణయం ఎందుకు తీసుకోలేకపోతోంది?. జీవోనెం.180తో 25వేల ఎస్టీటీ పోస్టులకు మంగళం పాడుతోందన్నారు.



### ప్రభుత్వం హంతకుడి పక్షమా, దళితుల పక్షమా?: వర్ల

ప్రభుత్వం అనంతబాబు పక్షమా..? హత్యకు గురైన దళితుడు సుబ్రమణ్యం పక్షమా..? అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సూటిగా ప్రశ్నించారు. కేసును సీబీఐకు అప్పగించాలన్నారు. ఓ దళితుడ్ని హత్య చేసి అనంతబాబు జైల్లో ఉంటే శిలాఫలకాల మీద పేర్లు వేస్తారా..? జైలు నుంచి వచ్చే దాకా కొన్ని ప్రారంభోత్సవాలు ఆపేస్తారా..? అనంతబాబు సచ్ఛీలుడని చెప్పే ప్రయత్నం చేస్తారా..? అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతబాబు బయటకు రావడంతో సుబ్రమణ్యం కుటుంబం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతుందన్నారు.



### జగనన్న భూముల కొనుగోళ్లలో దోపిడీ: శ్రీరాం తాతయ్య

జగనన్నకాలనీలు నిర్మిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నేతలు భూముల కొనుగోళ్ల పేరుతో భారీ దోపిడీ చేశారని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేటాయింపుల్లో సగంకూడా ఖర్చుచేయని వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలను ఎలా నిర్మిస్తుంది? వాటిని ఊళ్లుగా ఎప్పుడు మారుస్తుందని ప్రశ్నించారు. చంద్రబాబుకి పేరువస్తుందనే టిడ్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు.

## ఇదేం ఖర్మ




LISTEN

జగన్‌కు బీసీలపై ఎంత ప్రేమ ఉందో ఈ అరెస్టులను చూస్తే తెలుస్తోంది. బీసీ నేతలపై అక్రమ అరెస్టు చేయించడం, అక్రమ కేసులు పెట్టడం 'ఇదేంఖర్మ'




LISTEN

మూడున్నరేళ్ల కాలంలో 24 మంది బీసీ నేతలు హత్యకు గురయ్యారు. బీసీల ప్రభుత్వం అని చెప్పుకునే జగన్‌కు ఇవి కనిపించవా?.

# కనీస వసతుల్లేని జగనన్న లేఅవుట్లు

## ఆవేదన



సొంతింటి కల నెరవేరకపోగా అదే పీడకలగా వెంటాడుతోంది. ఇళ్లు కట్టించి ఇస్తామని మాట ఇచ్చినవాళ్లే స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టుకుంటావా? స్థలం ఇచ్చేస్తావా అని అడుగుతుంటే నిస్సహాయస్థితిలో బడుగుజీవుల పరిస్థితి. అప్పు చేసిన ఇళ్లు కట్టుకుందామనుకున్నా కనీసం రోడ్డు మార్గం లేని లే అవుట్ల పరిస్థితి ఒకవైపు. అప్పు పుట్టక ఖాళీగా వారికి కేటాయించిన స్థలాల్లో ముళ్ల పొదలు మొలుస్తున్నాయని ఆవేదనలు మరొకవైపు. ఇల్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. గృహప్రవేశం చేయడమే తరువాయి అని ఆశలు రేపింది. ఇప్పుడు మీ ఇళ్లు మీరు కట్టుకోండి ఆర్థిక సాయం చేస్తామని చెప్పడం ఆశలాడిశాలయ్యాయి. తమ దగ్గర ఉన్న సొమ్ముతో కొంతమంది ఇళ్ల నిర్మాణం చేపట్టారు. లేఅవుట్లలో కనీస వసతులు కరవయ్యాయి. విద్యుత్, రోడ్డు, నీటివసతి, మెరకలు తదితర వసతులు కూడా లేకుండా ఇళ్ల నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. చాలా స్థలాలు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి.




చైతన్యరథం
https://www.telugudesam.org/

వినియోగదారులను ఆకర్షించడానికి వాట్సాప్ కంటే ఆకర్షణీయమైన ఫీచర్లను టెలిగ్రామ్ అందిస్తోంది. మెసేజ్ పంపిన తర్వాత కూడా ఎడిట్ చేసుకునే ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

# సైబర్ దొంగలతో జాగ్రత్త.. ఆదమరిస్తే ఖాతాలు ఖాళీ

సైబర్ స్టాకింగ్ అంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా మరొక వ్యక్తిని పదేపదే వేధించడం. సోషల్ మీడియా వికృతకోణం సైబర్ స్టాకింగ్. ఈ మధ్య ఇలాంటి కేసులు బాగా నమోదవుతున్నాయి. నెటిజెన్ల బలాలు, బలహీనతలు తెలుసుకొని, అందుకు తగినట్టుగా ఎరను సిద్ధం చేసి, అదునుచూసి ఆగం చేస్తున్నారు సైబర్ దొంగలు. సోషల్ మీడియాలో ఉన్నవారిని పదేపదే ట్రాక్ చేయడం, టార్గెట్ చేసుకున్న వ్యక్తికి అన్‌వాంటెడ్ కాల్స్, మెసేజ్‌లు చేయడం, మెసెంజర్ల నుంచి వాయిస్ మెసేజ్‌లు పంపడం, నిఘా పెట్టడం, వెబ్‌క్యామ్‌లు, ఫోన్ కెమెరాలు హైజాక్ చేయడం, జియోట్యాగింగ్ పేరుతో మన లొకేషన్ ట్రాక్ చేయడం, సోషల్ మీడియా ఖాతాలను రహస్యంగా పర్యవేక్షించడం, ఆ వ్యక్తి పేరున కొత్త ఖాతాలు తెరిచి, అందమైన అమ్మాయిల ఫొటోలతో రిక్వెస్టులు పంపడం, డబ్బు వసూలు చేయడం.. ఇలాంటి చీకటి పనులన్నీ 'సైబర్ స్టాకింగ్' కిందికే వస్తాయి. ఈ అంశాలకు సంబంధించి మీకు ఎక్కడ ఏ అనుమానం కలిగినా జాగ్రత్తపడాలి. కనీసం అప్పటినుంచైనా ప్రతి సమాచారాన్నీ లోతుగా పరిశీలించిన తర్వాతే పోస్ట్ చేయాలి. బయోడేటాను వెంటనే మార్చుకోవాలి. ఫేస్‌బుక్ లాంటి వేదికల్లో తెలిసిన వారికి మాత్రమే ట్యాగ్ చేసేందుకు అనుమతి ఇవ్వండి. మీరు ప్రైవేట్‌గా ఉపయోగించే కంప్యూటర్, ల్యాప్‌టాప్, ఫోన్‌లో ఉన్న అన్ని అకౌంట్ల నుంచీ లాగాఫ్ అవ్వండి. అన్ని పాస్‌వర్డ్స్ మార్చేయండి. స్ట్రాంగ్‌గా ఉండే కొత్త పాస్‌వర్డ్‌లు ఎంచుకోండి. సోషల్ మీడియా కోసం పబ్లిక్, షేర్డ్ కంప్యూటర్లను ఉపయోగించొద్దు. మీ ఫోన్, ల్యాప్‌టాప్, పీసీలో థర్డ్‌పార్టీ యాప్స్‌ను తొలగించండి. మీతో ఆన్‌లైన్ వేదికగా పరిచయాలు పెంచుకోవాలనుకునే వారి ఐడీలను 'గూగుల్ రివర్స్ ఇమేజ్'తో సరి చూసుకోండి. వాయిస్‌చాట్‌కు బదులుగా మెసెంజర్ వీడియో చాట్ ఉపయోగించండి. మెయిల్ పాస్‌వర్డ్ మార్చడం కూడా మర్చిపోవద్దు. ఏవైనా యాప్‌లను డౌన్‌లోడ్ చేసేందుకు గూగుల్ ప్లే, ఆపిల్ యాప్‌స్టోర్‌లను మాత్రమే ఉపయోగించండి. పబ్లిక్ వైఫైలకు దూరంగా ఉండండి.



హెచ్చరిక



## సైబర్ స్టాకింగ్ వేధింపులా?

సైబర్ స్టాకింగ్ వేధింపులకు గురవుతుంటే మీ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసుకోండి. స్పై వేర్ నుంచి కాపాడుకునేందుకు సదరు ఫోన్/ల్యాప్‌టాప్‌ను పోలీసులకు అప్పగించండి. లేదా భద్రతా నిపుణులతో చెక్ చేయించండి. మీ సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా సేకరించండి. అనుమానాస్పద ఖాతాలను బ్లాక్ చేయండి. అవసరమైతే రిపోర్ట్ చేయండి. మీ వెబ్‌క్యామ్‌ను ఎప్పుడూ ఆఫ్ చేసుకోండి. అవసరమైతే ఏదైనా వస్తువుతో కవర్ చేయండి. మీ స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇతర గ్యాడ్జెట్స్‌లో యాంటీ-వైరస్, యాంటీ-మాల్వేర్ సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేసుకోండి. అయినా, మీ సమస్య పరిష్కారం కాకపోతే, వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ https://www.cybercrime.gov.in/లో ఫిర్యాదు చేయండి. లేదంటే జాతీయ టోల్-ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయండి.

## గాడ్జెట్స్



**అసుస్ జెన్‌బుక్** 17 ఫోల్డ్ ఓఎల్ఈడీ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద డిస్‌ప్లే ల్యాప్‌టాప్. జెన్‌బుక్ 17 ఫోల్డ్ ఓఎల్ఈడీతో 17.3 అంగుళాల స్క్రీన్ అంతేకాకుండా ఇంటెల్ ఈవో సర్టిఫికేషన్ కూడా ఉంది.



**లావా బ్లేజ్ 5జి** ధర రూ. 10,999 అయితే లాంచింగ్ ఆఫర్ కింద రూ. 9,999కి కొనుగోలు చేసే అవకాశం అందిస్తుంది. గ్లాస్ బ్లూ, గ్లాస్ గ్రీన్ కలర్స్‌లో అందించారు.



**కెనాన్ వినియోగదారుల** కోసం మిర్రర్ లెస్ కెమెరాగా EOS M50ని లాంచ్ చేసింది. మరియు తన M సిరీస్‌లో వస్తున్న మొదటి 4k వీడియో రికార్డింగ్ కెమెరాగా పేర్కొనింది.



**Portable Speaker On Amazon** ఇవి మీ సంగీత అనుభవాన్ని రెట్టింపు చేస్తాయి. వీటితో మీరు మీకు ఇష్టమైన పాటలను ఎక్కడైనా వినవచ్చు. ఇవి చిన్న పరిమాణంలో లభిస్తుండడంతో ఎక్కడికైనా సులుభంగా తీసుకువెళ్లవచ్చు. ఇవి మీ మూడ్‌ను మార్చుతాయి. అధిక అవుట్‌పుట్‌తో ధ్వనిని అందిస్తాయి.




**వాచీలు సాధారణంగా** ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తాయి. మీరు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు ఉత్పత్తి వివరణ నుండి ఖచ్చితమైన సమయాన్ని తెలుసుకోవచ్చు.

**అమెజాన్** వన్‌ప్లస్ 10ఆర్ స్మార్ట్‌ఫోన్‌ను భారీ తగ్గింపు ధరకు కస్టమర్లు సొంతం చేసుకోవచ్చు. ఈ 5జీ ఫోన్‌పై ఈకామర్స్ దిగ్గజం హాట్ డీల్‌ను అందిస్తోంది. రూ 38,999 ప్రారంభ ధరకు వన్‌ప్లస్ 10ఆర్ లాంఛ్ అవగా సేల్‌లో రూ.6000 డిస్కౌంట్ లభిస్తోంది. మరియు, ఇది స్నాప్‌డ్రాగన్ 821 SoC ద్వారా కూడా శక్తిని పొందుతుంది. ఇది క్విక్ ఛార్జ్ 3.0తో 8,200mAh బ్యాటరీని ప్యాక్ చేస్తుంది.





చైనాతో భారత్ వాణిజ్యం ఎందుకు మానుకోవడం లేదు.
చైనాలో తయారైన వస్తువులు భారత్‌లో తయారవుతున్నాయి.
చైనాతో వాణిజ్యం నిలిపివేస్తే గుణపాఠం అవుతుంది.
-కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి



# బీహార్‌లో కల్తీ మద్యం కాటు: 40 మంది మృతి, అట్టుడికిన అసెంబ్లీ

కల్తీ మద్యం నితీష్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.బిహార్‌లోని సరన్ జిల్లాలో కల్తీ మద్యం సేవించడం వల్ల మరణించిన వారి సంఖ్య 40కి పెరిగింది. 21 మృత దేహాలకు ఛప్రా సివిల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం జరిగింది. గత 16 గంటల్లో 86 మందిని పోలీసులు అరెస్టు చేశారు. గత పక్షం రోజుల్లో కల్తీ మద్యం కేసుల్లో మొత్తం 464 మందిని అరెస్టు చేసినట్లు సమా చారం. ఒకపక్క పెరుగుతున్న మరణాల సంఖ్య, మరోపక్క ప్రభుత్వ మద్యనిషేధాన్ని ప్రశ్నిస్తూ ప్రతిపక్ష నాయకులు బిహార్ అసెంబ్లీలో ఆందోళన చేశారు. నిషేధం లేని చోట కూడా ప్రజలు చనిపోతున్నా రని సీఎం నితీశ్ కుమార్ మండిపడ్డారు. మద్యంపై నిషేధం లేనప్పుడు కూడా ఇక్కడ మరణా లున్నాయని ఆయన అన్నారు. లోక్‌సభ జీరో అవర్‌లో బిహార్‌లో కల్తీమద్యం విషాదం ప్రస్తావనకు వచ్చింది. 'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మద్యం సేవించకూడదని గుర్తుంచుకోండి,' అని నితిశ్ చెప్పారు. తాగితే మీరు చనిపో తారని ఆయన అన్నారు. నేరాలను అరికట్టేందుకు చట్టం కూడా ఉందని, కానీ హత్యలు జరుగుతూనే ఉన్నాయని సీఎం వ్యాఖ్యానించారు. విపక్షాల ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లో కల్తీమద్యానికి బలైన ఘటనలు ఉన్నాయో లేవో వారిని అడగండని నితిశ్ అన్నారు. మద్యనిషేధ శాఖ మంత్రి సునీల్ కుమార్ తెలిపిన ప్రకారం, సరన్‌లోని మష్రక్, ఇసువాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన జరిగింది. మార్హౌరా సబ్-డివిజనల్ పోలీసు అధికారి యోగేంద్ర కుమార్‌పై చర్యలతో పాటు బదిలీకి సిఫార్సు చేశారు.

శాంతి కోసం

## కశ్మీర్‌లో పరిస్థితులు కుదుట పడ్డాయి

జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు గతంలో కంటే ఎంతో కుదుటపడ్డాయని డిజిపి దిల్‌బాగ్ సింగ్ ప్రకటిం చారు. పూంచ్ జిల్లాలోని లోరన్‌లో పర్యటించినప్పుడు జంట సరిహద్దు జిల్లాలైన రాజౌరీ, పూంచ్‌లలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. సరిహద్దులను ఉల్లంఘించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.



హక్కు కోసం

## శివసేన పేరు, ఎన్నికల చిహ్నంపై తీర్పు రిజర్వు

శివసేన పేరు, ఎన్నికల చిహ్నాన్ని స్తంభింపజేస్తూ ఎన్నికల కమిషన్ మధ్యంతర ఉత్తర్వులపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు గురువారం తన ఉత్తర్వు లను రిజర్వ్‌లో ఉంచింది. నవం బర్ 15న సింగిల్ జడ్జి ఇచ్చిన ప్రక్రియను వేగవంతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.



ప్రమాదం

## బహుళ అంతస్తుల భవనంలో మంటలు

సెంట్రల్ ముంబైలోని కర్రీ రోడ్ ఏరియాలోని బహుళ అంతస్తుల నివాస భవనం 14వ అంతస్తులోని ఫ్లాట్‌లో గురువారం అగ్ని ప్రమాదం సంభవించించింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఒన్ అవిఘ్న పార్క్ భవనంలో ఉదయం 11 గంటల సమయంలో మంటలు చెలరేగాయని వారు తెలిపారు. ఫైర్ ఇంజన్లు, వాటర్ జెట్టీలు అక్కడకు చేరుకున్నాయి.

జ్ఞాపకం

## దేశ సర్వతో ముఖాభివృద్ధికి పటేల్ చేసిన కృషి మరువలేనిది: మోది



సర్దార్ పటేల్ వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. దేశాన్ని ఏకం చేయడంలోను, సర్వతోముఖాభివృద్ధికి ఊతమివ్వడంలోను సర్దార్ పటేల్ చేసిన కృషిని ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆయనకు నివాళు లర్పించారు. పటేల్ దృఢ సంకల్పం, నాయకత్వ సామర్థ్యం కారణంగా దేశం ఇప్పటికీ ఆయనను సర్దార్‌గా గుర్తుంచుకుంటోందని షా అన్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నివాళులర్పిస్తూ, దార్శనిక నాయకుడు, నిబద్ధత కలిగిన సంఘ సంస్కర్త, అంకితభావంతో కూడిన జాతీయవాదిగా ఆయన వారసత్వాన్ని ఎప్పటికీ మరువలేమని అన్నారు.

సూచన

## మద్య నిషేధాన్ని పునరాలోచించాలి: నితీష్‌కు వినతి

మద్య నిషేధ విధానాన్ని మరోసారి పరిశీలించాలని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, బిహార్ బీజేపీ ఎంపీలు న్యూఢిల్లీలో డిమాండ్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్‌లోని సరన్ జిల్లాలో నకిలీ మద్యం సేవించి పలువురు వ్యక్తులు మరణించడం ఈ డిమాండ్‌కు తక్షణ ప్రేరణ. అటువంటి మరణాల పరంపరలో ఈ సంఘటన ఒకటి కావడంతో తాము ఈ వినతి చేస్తున్నామని వారు పార్లమెంట్ వెలుపల విలేకరులకు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> పెరూ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లోని తొలగించాక దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించాం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు కొనసాగించొద్దు.
> - లూయిస్ పెనారాండా, పెరూ రక్షణ మంత్రి





LISTEN

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ నీతులు చెప్పొద్దు: పాక్‌పై భారత్ ఆగ్రహం

ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తినందుకు పాకిస్థాన్‌పై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడుతూ మహమ్మారి, వాతావరణ మార్పు, సంఘర్షణలు లేదా ఉగ్రవాదం ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రస్తుత కాలంలో కీలక సవాళ్లపై ప్రతిస్పందనపైనే ఐక్యరాజ్యసమితి విశ్వసనీయత ఆధారపడి ఉంటుందన్నారు. న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో 'న్యూ ఓరియంటేషన్ ఫర్ రిఫార్మ్డ్ మల్టిలేటరలిజం' అనే అంశంపై ఐరాస భద్రతా మండలిలో జైశంకర్ అధ్యక్షతన బహిరంగ చర్చ జరిగింది. సంస్కరించిన బహు పాక్షికతపై కౌన్సిల్ చర్చలో పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అల్ ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్‌కు ఆతిథ్యమిచ్చి పక్క దేశపు పార్లమెంట్‌పై దాడి చేసిన దేశానికి 'ప్రబోధం' చేసే అర్హత లేదన్నారు. బహుపాక్షికత సంస్కరణలపై దృష్టి పెడుతున్నామన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఉపసంహరణకు ఆర్టికల్ 370ని 2019 ఆగస్టు 5న రద్దు చేసినప్పటి నుంచి భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయన్నారు. పాక్ ప్రతీకార చర్యలకు దిగిందన్నారు. ఇది దౌత్య సంబంధాలను తగ్గించి భారత రాయబారిని బహిష్కరించే వరకు వెళ్లిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం తమ అంతర్గత వ్యవహారమని భారత్ అంతర్జాతీయ సమాజానికి చెప్పిందన్నారు. వాస్తవాన్ని అంగీకరించాలని, భారత వ్యతిరేక ప్రచారాలన్నింటినీ ఆపాలని పాకిస్థాన్‌కు సూచించిందని ఆయన చెప్పారు.

పరస్పరం..

## శ్రీలంక అధ్యక్షుడితో భారత నావికాదళ చీఫ్ చర్చలు

భారత-శ్రీలంక మధ్య ద్వైపాక్షిక అంశాలపై శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతో భారత నావికాదళ చీఫ్ అడ్మిరల్ హరి కుమార్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత పెంచడంపై శ్రీలంక సీనియర్ రాజకీయ, రక్షణ నాయకత్వాలతో చర్చలు జరిపారు.



ప్రతిచర్య..

## భారత్‌కు రష్యా చమురు

చమురు దిగుమతులపై యూరోపియన్ నిషేధం తరువాత యురల్స్ క్రూడ్‌ను భారీ తగ్గింపుతో ఈ నెలలో భారత్‌కు రష్యా విక్రయించింది. పాశ్చాత్య దేశాలు విధించిన బ్యారెల్స్ 60 డాలర్ల ధర పరిమితి కంటే తక్కువకే భారత్ కొనుగోలు చేసిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. రష్యా సముద్రపు చమురు దిగుమతులపై యూరోపియన్ యూనియన్ నిషేధం ఆసియాలో ప్రత్యామ్నాయ మార్కెట్లను వెదికేలా మాస్కోను మరింత ప్రేరేపించింది.

## దౌత్యవేత్తల తొలగింపు

హాంకాంగ్ నిరసనకారుడు బాబ్ చాన్‌ను మాంచెస్టర్‌లోని చైనీస్ కాన్సులేట్‌లోకి లాగి కొట్టారన్న ఆరోపణల నేపథ్యంలో చైనా ప్రభుత్వం ఒక చైనా కాన్సుల్ జనరల్, ఐదుగురు సిబ్బందిని తొలగించింది. అక్టోబర్‌లో శాంతియుత నిరసన సందర్భంగా మాంచెస్టర్‌లోని చైనీస్ కాన్సులేట్ వద్ద హాంకాంగ్ ప్రజాస్వామ్య అనుకూల నిరసనకారులపై దాడి చేశారు. ముసుగులు ధరించిన వ్యక్తులు తనను లాగి కొట్టారని, బాబ్ చాన్ పేర్కొన్నారు.




> జార్జ్ ఆర్వెల్ డిస్టోపియన్ నవల 1984'కు రష్యాలో అత్యధిక ఆదరణ లభించి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. రష్యాలో ఎలక్ట్రానిక్ బెస్ట్ సెల్లర్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. నాజీయిజం ఓడిపోయిన 1949లో ఆంగ్లంలో రచించిన ఈ నవల ప్రచురితమైంది. ఈ పుస్తకం సోవియట్ యూనియన్‌లో 1988 వరకు నిషేధంలో ఉంది.

కంపనలు

## తూర్పు తైవాన్‌లో మళ్లీ భూకంపం

తైవాన్ తూర్పు తీరంలో గురువారం 6.2 తీవ్రతతో భూకంపం సంభవించిందని ద్వీప వాతావరణ బ్యూరో తెలిపింది. నష్టంపై ఇంకా తెలియరాలేదు. రాజధాని తైపీలోని భవనాలు భూకంపం ధాటికి కంపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. భూకంపం 5.7 కి.మీ (3.5 మైళ్లు) పరిధిలో సంభవించిందని బ్యూరో తెలిపింది. తైవాన్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉంది. తరచూ ఆ దేశం భూకంపాలకు గురవుతోంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"సినిమా టికెట్ ధరలు అందుబాటులో ఉంచడం సినీ పరిశ్రమకు ఆరోగ్యకరం. ఓటీటీ వేదికల రూపంలో గట్టిపోటీ ఎదురవుతోంది. మంచి సినిమాలు తీస్తే ప్రేక్షకుడు తప్పకుండా థియేటర్‌కి వస్తాడు"

– బాలకృష్ణ, కథానాయకుడు





'హిట్', 'హిట్ 2' చిత్రాలతో మెప్పించిన శైలేష్ కొలను వెంకీ కోసం ఓ వినూత్నమైన కథ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



## 'ఉస్తాద్'ను పూజా హెగ్డే వద్దనుకుందా?

అందాల తార పూజా హెగ్డే స్టార్ హీరో పవన్ కళ్యాణ్ కొత్త సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో నాయికగా నటించాల్సి ఉంది. ఈ సినిమా గతంలో 'భవదీయుడు భగత్‌సింగ్' పేరుతో అనౌన్స్ అయినప్పుడు పూజానే నాయికగా అనుకున్నారు. అయితే పవన్‌కు అప్పటికున్న సినిమాలు, రాజకీయ కార్యకలాపాల వల్ల సెట్స్ మీదకు ఆలస్యంగా వెళ్లింది. ఇటీవలే 'ఉస్తాద్ భగత్‌సింగ్'గా పేరు మార్చుకుని ప్రారంభమైంది. ఈ ఆలస్యంతో పూజా ఈ చిత్రం కోసం కేటాయించిన డేట్స్ కుదరలేదని తెలుస్తున్నది. దీంతో ఈ చిత్రం నుంచి ఆమె ఎగ్జిట్ అయినట్లు సమాచారం. అయితే డేట్స్ ఒక్కటే కారణమా అనేది తెలియాల్సి ఉంది. పవన్, పూజా కాంబోను చూసే అవకాశం ఈ చిత్రంతో లేనట్లే. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభం కానుంది.



## జీ క్యూ లీడింగ్ మెన్ అవార్డు అందుకున్న అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్‌కి అరుదైన గౌరవం దక్కింది. స్టైలిష్ స్టార్‌కు జి క్యూ మెన్ మ్యాగజైన్ 2022 ఆఫ్ ది ఇయర్ పురస్కారం లభించింది. స్వయంగా ఈ బృందం హైదరాబాద్ వచ్చి అల్లుఅర్జున్‌కి అందజేశారు. లీడింగ్ మెన్ టైటిల్‌తో బన్నీని గౌరవించింది. ఫలక్ నుమా ప్యాలెస్‌లో ప్రత్యేకమైన పార్టీ నిర్వహించి ఈ అవార్డుని బన్నీకి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అల్లు అర్జున్ పుష్పది రైజ్ సినిమా చేసినప్పటి నుండి ఆయన కెరియర్ అనూహ్య మలుపు తిరిగింది. పుష్ప సినిమా కారణంగా పాన్ ఇండియా హీరోగా బన్నీకి గుర్తింపు వచ్చింది. దానికంటే ముందు కూడా జాతీయంగా బన్నీకి మంచి క్రేజ్ ఉంది.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 22న జరగనుంది.



## ముగిసిన రెండోరోజు ఆట.. పట్టుబిగించిన టీం ఇండియా

భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతోన్న తొలి టెస్టు రెండోరోజు ఆట ముగిసింది. టీమ్‌ఇండియా బౌలర్ల దెబ్బకు ఆట బంగ్లా ఎనిమిది వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసింది. క్రీజ్‌లో మెహిదీ మిరాజ్ (16బి), ఎబాడట్ హొస్సేన్ (13బి) ఉన్నారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 31 పరుగులు జోడించారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ 4, సిరాజ్ 3, ఉమేశ్ యాదవ్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ ఇంకా 271 పరుగులు వెనుకబడి ఉంది.

### రేపటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌత్ ఆఫ్రికా
(ఉ.5.50 నుంచి)

## వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరిన ఫ్రాన్స్ సెమీస్‌లో మొరాకోపై విజయం



డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్ సెమీస్‌లో అదరగొట్టింది. సంచలన ప్రదర్శనతో సెమీస్ చేరిన ఆఫ్రికా జట్టు మొరాకోను 2-0 తేడాతో చిత్తుచేసి విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్ పూర్తిస్థాయి ఆధిపత్యం సాధించి ఫైనల్‌లో అడుగిడింది. డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ వరుసగా రెండోసారి తుది పోరుకు చేరి మరోసారి ప్రపంచకప్‌ను సొంతం చేసుకునేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఫైనల్ చేరిన అర్జెంటీనాతో ఆదివారం జరుగనున్న తుదిపోరులో అమీతుమీ తేల్చుకోనుంది. మ్యాచ్ ప్రారంభమైన 5వ నిమిషంలోనే ఫ్రాన్స్ ఆటగాడు థియో హెర్నాండెజ్ కళ్లుచెదిరే రీతిలో గోల్ సాధించాడు. దీంతో జట్టు 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఫ్రాన్స్ డిఫెండర్లు మొరాకోకు ఎలాంటి అవకాశం ఇవ్వకపోవడంతో ఆట ప్రథమార్థం ముగిసినప్పటికీ ఖాతా తెరువలేకపోయింది. ఇక సెకండాఫ్‌లో ఫ్రాన్స్ మరో గోల్ సాధించింది. మ్యాచ్ 76వ నిమిషం వద్ద సూపర్‌సబ్ రాండల్ కోలో మువానీ చేసిన గోల్‌తో ఆ జట్టు 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరివరకు ఆఫ్రికన్ జట్టు ఆటగాళ్లు గోల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమడంతో డిఫెండింగ్ చాంపియన్ రెండోసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. దీంతో బ్రెజిల్ తర్వాత వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ రికార్డు సృష్టించింది. బ్రెజిల్ 2002లో రెండోసారి ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరింది.

హైదరాబాద్‌కి ఐ.టి. నగరమనే ముద్ర చంద్రబాబునాయుడు వల్లే వచ్చింది. బిల్‌గేట్స్ ఆ విషయాని పదేపదే గుర్తుచేసుకుంటుంటారు.

- సత్య నాదెళ్ళ, మైక్రోసాఫ్ట్ సి.ఇ.ఓ







# విద్యతోనే మానవ వికాసం: చంద్రబాబు

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్న డాక్టర్ కొఠారి మాటలకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వాస్తవిక దృక్పథాన్ని జోడించారు. ఆయన ముఖ్యమంత్రిగా వున్న సమయంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూనే మానవ వికాసానికి ప్రణాళికలు రచించారు. చంద్రబాబు చేపట్టిన చర్యల ఫలితంగా కేవలం దశాబ్దకాలంలో పదిశాతం పైగా అక్షరాస్యత పెరగటం దేశంలోనే ఒక రికార్డుగా నిలిచింది. తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేసిన అక్షర సంక్రాంతి, మళ్ళీ బడికి, చదువుల పండుగ, మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలు అక్షరాస్యత పెంపునకు దోహదపడ్డాయి. బడ్జెట్‌లో సైతం విద్యారంగానికే మిగిలిన వాటికంటే అధికంగా నిధుల కేటాయింపు జరిగింది.





## విద్యా విప్లవానికి నాంది పలికిన తెలుగుదేశం

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యావిప్లవం కొనసాగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠశాలల సంఖ్య పెంపు, ఉపాధ్యాయుల కొరత అధిగమించడం వంటి చర్యలకు చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక, ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక మాధ్యమిక, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల, ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు ద్వారా సామాన్యుడికి విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు దిగజారకుండా పర్యవేక్షించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో లక్ష విద్యా కమిటీలను ఏర్పాటు చేశారు. అనాథ విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ మమత పథకం ద్వారా భోజన సదుపాయం కల్పించారు. బాలకార్మికులకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి వెలుగు రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యను అందించిన ఘనత చంద్రబాబుకే దక్కింది. ప్రపంచవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యకు వున్న ప్రాధాన్యతను గుర్తించి ప్రతి మండలానికి ఒక కళాశాల స్థాపించాలని నిర్ణయించారు. 1996 వరకు రాష్ట్రంలో కేవలం 36 ఇంజనీరింగ్ కాలేజీలు మాత్రమే వుండేవి. 2003 నాటికి ఆ సంఖ్య 225కు పెరిగింది. రాష్ట్ర విభజన నాటికి వాటి సంఖ్య 600లకు చేరుకొని 70 వేల ఇంజనీరింగ్, 20 వేలకు పైగా పాలిటెక్నిక్ సీట్లు అదనంగా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## సంక్షిప్తం

### అక్షరాస్యత

రాష్ట్రంలో 1991నాటికి అక్షరాస్యత 44.09 శాతం ఉంది. 2001 నాటికి 61.11 శాతానికి పెరిగింది. 17 శాతం అక్షరాస్యత పెరుగుదల దేశంలోనే రికార్డు. 2003 నాటికి 73 శాతానికి పెరిగింది

### నియామకాలు

1995 నుంచి 2004 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయంలో 1,55,000 మంది ఉపాధ్యాయుల నియామకం జరిగింది. అదనపు బిఇడి కళశాలల ఏర్పాటుతో టీచర్ల కొరత అధిగమించారు.

### పాఠశాలల ఏర్పాటు

1996 వరకూ 64,319 పాఠశాలలున్నాయి. 2003 నాటికి వాటి సంఖ్య 91,042కు పెరిగింది. కేవలం ఏడేళ్ల కాలంలో 36,633 పాఠశాలలు అదనంగా ఏర్పాటు చేసేందుకు చంద్రబాబునాయుడు కృషి చేశారు.

## పునరుద్ధరణ

గ్రంథాలయాలను పునరుద్ధరించి ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామీణ విజ్ఞానకేంద్రాలు ఏర్పాటుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతి కేంద్రానికి ఒక కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. కంప్యూటర్ సైన్స్, కమ్యునికేషన్ టెక్నాలజీలలో మార్పులు, ప్రగతిని దృష్టిలో పెట్టుకొని సెంకడరీ స్థాయిలోనే కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టారు.



LISTEN

అమరావతిలో 2018 ఫిబ్రవరి 7న అమృత విశ్వ విద్యాపీఠం యునివర్సిటీకి శంకుస్థాపన చేసిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

స్వాగతం

## ఐఎస్‌బి ఆవిర్భావ వేడుకలకు చంద్రబాబు



హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి) 20 యేళ్ల ఆవిర్భావ వేడుకలు సందర్భంగా శుక్రవారం జరగనున్న ముగింపు కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. పలు రాష్ట్రాలు పోటీపడినప్పటికీ ప్రతిష్టాత్మక సంస్థను ఏపికి తీసుకువచ్చేందుకు చంద్రబాబు కృషి చేశారు. 2001లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి ప్రారంభించారు.

మరువలేనిది

## టిడిపి హయాంలో ఐఐఐటీల ఏర్పాటు

టిడిపి హయాంలో హైదరాబాదులో ఐఐఐటి, బాసరలో ఐఐటిల ఏర్పాటుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేషంగా కృషి చేశారు. ఈ విద్యా సంస్థల్లో చదువు పూర్తి చేసిన నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో స్థిరపడ్డారు. అంతేగాక, ఆయా దేశాల్లో ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు.